హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

మెట్‌పల్లి రూరల్: లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

- కల్యాణలక్ష్మి సాయం మంజూరుకు డబ్బులు అడిగితే చెంప చెల్లుమనేలా కొట్టండి
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 25: కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. వెల్లుల్ల శివారులోని వీఆర్ఎం గార్డెన్స్‌లో శుక్రవారం ఆయన 139 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 70 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కల్యాణ లక్ష్మి సాయం మంజూరుకు కొందరు డబ్బులు అడుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అలాంటి వారిని చెంప చెల్లుమనేలా కొట్టి తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలనే ఇప్పటికీ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రూ. లక్షతో పాటు తులం బంగారం ఇచ్చి కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రూ. రెండు లక్షల పంటరుణ మాఫీ ఇప్పటికీ అమలు కాలేదని, రైతుభరోసా ఎప్పుడిస్తారని ప్రశ్నించారు.? పది నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్నదని విమర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు కిశోర్, పురుషోత్తం, ఒజ్జెల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, నాయకులు రాజారాం, బాబు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25: తిమ్మాపూర్‌లోని పెద్దమ్మ ఆలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘ భవనానికి ప్రహరీ నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు సురేశ్‌రెడ్డి రూ.3 లక్షలు మంజూరు చేయగా, సంఘ సభ్యులకు ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యేను సంఘ సభ్యులు శాలువాతో సత్కరించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దశరథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, నాయకులు సత్యనారాయణ, రంజిత్‌రెడ్డి, లక్పతి రెడ్డి, రాజేందర్, అనిల్ పటేల్, ఆంజనేయులు, జేడీ సుమన్, తదితరులున్నారు.

జగిత్యాల ఎమ్మెల్యే ఎం సంజయ్ కాంగ్రెస్‌లో చేరిన నాటి చిత్రాన్ని చూపిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్

జగిత్యాల ఎమ్మెల్యే వ్యాఖ్యలు అర్థరహితం

- కాంగ్రెస్‌లో చేరలే.. బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదని అంటున్నడు
- ఆయన వ్యాఖ్యలు 'తాళి కట్టలే కానీ, సంసారం చేస్తా' అన్నట్లుగా ఉన్నయి
- బీఆర్ఎస్‌కు వెంటనే రాజీనామా చేయాలి
- జగిత్యాలలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, అక్టోబర్ 25: 'జగిత్యాల ఎమ్మెల్యే మాటలు అర్థరహితం. వింతగా మాట్లాడుతున్నరు. కాంగ్రెస్‌లో చేరలే.. బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదని అంటున్నడు. అంటే 'తాళి కట్టలే కానీ, సంసారం చేస్తా' అన్నట్లుగా మాట్లాడుతున్నారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎద్దేవా చేశారు. శుక్రవారం జగిత్యాలలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా శాంతికి, అభివృద్ధికి మారు పేరని, జగిత్యాల రాజకీయాలు ప్రస్తుతం రాజకీయ వ్యభిచారంగా మారాయన్నారు. వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్ సంజయ్ కుమార్‌కు జగిత్యాల ఎమ్మెల్యేగా కేసీఆర్ మూడు సార్లు అవకాశం కల్పించారని, అందులో రెండు సార్లు గెలిచారన్నారు. అయితే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన వెంటనే జగిత్యాల అభివృద్ధి, నిధులు, నీళ్ల కోసం పార్టీ మారినట్లు ఆయన మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పని చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అంటే గౌరవం ఉందని, రైతు సమస్యలు, ఏ సమస్య గురించైనా అసెంబ్లీలో, మండలిలో మాట్లాడుతారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనూ జీవన్ రెడ్డి ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న హత్యల గురించి మాట్లాడుతున్నారన్నారు. అతని అనుచరుడు మారు గంగారెడ్డి హత్య విషయంలో ఏకంగా ఎమ్మెల్యే హత్య చేయించాడని జీవన్ రెడ్డి ఆరోపిస్తే, కనీసం హోం మినిస్టర్, ప్రభుత్వ పెద్దలు ఒక్కరూ మాట్లాడడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హత్యలు, ఆత్మహత్యలు జరిగాయంటూ రోడ్డుపైకి ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు వస్తున్నారన్నారు. కేసీఆర్ హయాంలో శాంతియుతంగా ఉన్న రాజకీయాలు, ఇప్పుడు హత్య రాజకీయాలుగా మారాయని, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ బీఆర్ఎస్‌కు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

హత్య రాజకీయాలను ఖండిస్తున్నాం

జగిత్యాలలో హత్య రాజకీయాలను ఖండిస్తున్నామని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్‌కు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరి, కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని సంజయ్‌కుమార్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పంచ్ న్యాయ్‌లో భాగంగా పార్టీ పిరాయింపుదారులపై వేటు వేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారని, మీ పార్టీ ఏం చర్యలు తీసుకుంటున్నదో చెప్పాలన్నారు. కార్యక్రమంలో గట్టు సతీష్, హరిచరణ్ రావు, లోక బాపు రెడ్డి, అవారి శివాకేసరి బాబు, శీలం ప్రియాంక ప్రవీణ్, మారు సాయి రెడ్డి, మజాహిర్ రిజ్వాన్, నక్క గంగాధర్, గాజుల శ్రీనివాస్ ఉన్నారు.

రైతుల సంక్షేమానికి సర్కారు కృషి

మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులతో విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు

- ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్
- మల్లాపూర్‌లో మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

మల్లాపూర్, అక్టోబర్ 25: రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తుందని ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్‌లో మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించగా, వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని, రుణ మాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని, వందశాతం చేస్తామని హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవులు ఆశించిన కార్యకర్తలు అధైర్యపడొద్దని, తప్పనిసరిగా గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాశ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతడ్పుల పుష్పలత, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణ రెడ్డి, డైరెక్టర్లు నూతిపల్లి రాజం, చిలివేరి రాము, కొత్తపల్లి రాజిరెడ్డి, గురిజెల గంగా రెడ్డి, నాయిని రాజేందర్, బద్ధం రాధ, నల్ల శ్రీనివాస్, భూక్యా వాసిరాం, బొల్లం ఆకాంక్ష, మహ్మద్ జమలొద్దీన్, చౌడారపు శ్రీనివాస్, నిమ్మల భూంరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలకవర్గ సభ్యులను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు, మాజీ జడ్పీటీసీ జలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల బందోబస్తు

ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్ రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పథకాలపై స్పష్టమైన హామీ ఇచ్చి మండలంలో అడుగు పెట్టాలని డిమాండ్ చేస్తూ పలువురు బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీంతో డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోస్తు నిర్వహించారు.

విజయవంతం చేయాలి

జగిత్యాల/పెగడపల్లి, అక్టోబర్ 25: మల్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించే బీడీ కార్మికుల మహా సభకు బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ కోరారు. జగిత్యాల పట్టణంతో పాటు పెగడపల్లిలో శుక్రవారం ఆయన మహా సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శనిగరపు ప్రవీణ్, శ్రీగాద దేవదాసు, వెన్న మహేశ్, రాచర్ల సురేశ్, బీడీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మల్యాల, అక్టోబర్ 25: బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి శనివారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షురాలు కొక్కుల శాంత ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

గ్రామాల్లో డ్రైడే

కోరుట్ల రూరల్, అక్టోబర్ 25: మండలంలోని గ్రామాల్లో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. మురుగు కాలువలను శుభ్రం చేసి, పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, వైద్య, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

కొడిమ్యాల, అక్టోబర్ 25: చెప్యాల గ్రామంలో గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 మంది నిరుపేదలకు పెన్షన్, 30 మందికి నిత్యావసర సరుకులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, 10 మందికి సంవత్సరంలో 8 నెలల పాటు రూ. 1000 చొప్పున పెన్షన్ అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గామా ఫౌండేషన్ చొప్పదండి నియోజకవర్గ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పౌలు, మాజీ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఊట్కూరి మల్లారెడ్డి, నాయకులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పని చేస్తా

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల సందర్శన

జగిత్యాల, అక్టోబర్ 25: నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం కాదని, అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థినులు గొప్ప లక్ష్యాన్ని ఎంచుకొని సాధించడానికి కృషి చేయాలన్నారు. జగిత్యాల ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థమే సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలను ఇక్కడికి తీసుకువచ్చినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలను జగిత్యాలకు తీసుకువచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను జిల్లా దళిత సంఘాల సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు పద్మావతి-పవన్, కూతురు రాజేశ్, ప్రిన్సిపాల్ శ్రీలత, కో-ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్, నాయకులు బాలే శంకర్, దుమాల రాజ్‌కుమార్, బోనగిరి నారాయణ, చెట్‌పల్లి సుధాకర్, శరత్ రావు, గట్టు రాజు, సుమన్ రావు, భిక్షపతి, ప్రవీణ్ రావు, నక్క గంగాధర్, సంగెం శ్రీనివాస్, పవన్, సంకె మహేశ్, క్రాంతి, సునీల్, సురేందర్, గంగాధర్, రవి, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణాభివృద్ధికి కృషి

జగిత్యాల పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. జగిత్యాలలోని 23, 24, 26, 27, 28వ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఆయా వార్డుల్లో కలియ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణాభివృద్ధికి రూ. 21 కోట్లు మంజూరయ్యాయని, పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు గుర్రం రాము, జుంబర్తి రాజ్‌కుమార్, రజీయొద్దీన్, కౌసర్ బేగం షకీల్, పద్మావతి-పవన్, నాయకులు సుధాకర్, జిలానీ, గిరి, శరత్ రావు, పవన్, అంజయ్య, బాలే శంకర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెగడపల్లి, అక్టోబర్ 25: పెగడపల్లి మండలం ఐతుపల్లి, నందగిరి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాల్లో నందగిరి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో విండో సీఈవో సంకిటి రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సంకిటి కిషన్‌రెడ్డి, విండో మాజీ అధ్యక్షుడు ఉప్పగండ్ల నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు బ్రహ్మానందరెడ్డి, రాజ్‌మహ్మద్, కనకమ్మ, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రహీం, నాయకులు మూల రాంరెడ్డి, తడగొండ రాజు, రమేశ్, తిరుపతి, హరీశ్, సంజీవ్, రైతులు పాల్గొన్నారు.

రాయికల్, అక్టోబర్ 25: రాయికల్, శివాజీనగర్, మహితాపూర్ గ్రామాల్లో రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, సంఘ దత్తత అధికారి స్వప్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు నారాయణ, రమణ, భూమరాజం, సీఈవో రవికుమార్ పాల్గొన్నారు.

గొల్లపల్లి, అక్టోబర్ 25: గొల్లపల్లి మార్కెట్ యార్డు, గుంజపడుగు, అగ్గిమల్ల, గంగదేవిపల్లె, రాఘవపట్నం, శ్రీరాములపల్లి, తిర్మలాపూరం, నందిపల్లె, రాపల్లి, ఇస్రాజ్‌పల్లి, గంగాపూర్, శెకల్ల, వెనుగుమట్ల, అబ్బాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు రాజసుమన్ రావు, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సంతోష్ ప్రారంభించారు. ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మల్యాల, అక్టోబర్ 25: మానాల, లంబాడిపల్లి, తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బత్తిని మల్లీశ్వరీశ్రీనివాస్‌గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, ఐకేపీ ఏపీఎం రాజయ్య, సీసీ మనోజ్, సహకార సంఘ ఇన్‌చార్జి చైర్‌పర్సన్ మెరుగు శోభ, నాయకులు దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల నరసింహారెడ్డి, వంశీ, రాజేశ్వర్‌రెడ్డి, మరాఠి లక్ష్మీనారాయణ, గుర్రం వెంకన్న, దిండు ప్రవీణ్, మరాఠి గంగారెడ్డి, మల్లయ్య, భాస్కర్‌రావు, ముప్పారపు సాగర్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: ఐతుపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నందగిరి సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి

విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి

మల్లాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో వెంకటేశ్వర్లు

మల్లాపూర్/ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25: విద్యార్థులు చదువుతో పాటు రైటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని డీఐఈవో వెంకటేశ్వర్లు సూచించారు. మల్లాపూర్, ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. కళాశాలల్లో తరగతి గదులు, వసతులను పరిశీలించి అధ్యాపకులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, మాసం సంజీవ్, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, అక్టోబర్ 25: రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం డీఐఈవో వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లో అధ్యాపకుల బోధనా తీరును పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా కళాశాలకు వచ్చి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలకు అధ్యాపకుడు రాజేంద్రప్రసాద్ బహూకరించిన డిజిటల్ మైక్ సౌండ్ సిస్టమ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మేడిపల్లి మండలంలో విప్ పర్యటన

మేడిపల్లి, అక్టోబర్ 25: మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో పీఏసీఎస్ (వల్లంపల్లి) ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదాముతో పాటు వల్లంపల్లిలో నిర్మించిన ఎరువుల గోదామును శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అలాగే, కొండాపూర్, భీమారం మండలం గోవిందారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మేడిపల్లిలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో 80 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో పద్మావతి, తహసీల్దార్ వసంత, సింగిల్‌విండో చైర్మన్ మెన్నేని రవీందర్‌రావు, సీఈవో తొర్తి గోపి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి, నాయకులు దుంపేట లక్ష్మీనర్సయ్య, దనిశెట్టి రాజన్న, మార్గం నర్సారెడ్డి, మార్గం గంగారాజం, పుప్పాల కొమురయ్య, సాయిని గంగారెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, చెక్కపెల్లి సంజీవ్, శ్రీపతి దామోదర్, గోపిడి మహిపాల్‌రెడ్డి, లింగాల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కథలాపూర్, అక్టోబర్ 25: విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల ఆరోగ్య పర్యవేక్షకుడు శ్రీధర్ సూచించారు. చింతకుంట, భూషణరావుపేటలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు రక్తహీనత, పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. పలువురు విద్యార్థులకు రక్తపరీక్షలు చేశారు. హెచ్ఎం రాజేందర్, ఏఎన్ఎం గంగనర్సు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం

కోరుట్ల, అక్టోబర్ 25: పట్టణానికి చెందిన పోతుగంటి కృష్ణయ్యకు గుండె శస్త్ర చికిత్స కోసం రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన రాజేందర్, సతీశ్, జగన్, లవకుమార్ శుక్రవారం దవాఖానకు రక్తదానం చేశారు.

గురుకులంలో వైద్య శిబిరం

మల్లాపూర్, అక్టోబర్ 25: మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల మినీ గురుకులంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసినట్లు వైద్యాధికారి వాహిని తెలిపారు. వైద్యాధికారి మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీప్రియాంక, సీహెచ్‌వో రాంమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

'పది' మిత్రుల ఔదార్యం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25: కోమటి కొండాపూర్‌కు చెందిన రెడ్డవేన వేదమణి అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, వేదమణి పదో తరగతి మిత్రులంతా కలిసి రూ.50 వేలు సేకరించారు. ఆమె కూతురు అశ్వేద పేరిట పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. శుక్రవారం అశ్వేదకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మారుతీనగర్, అక్టోబర్ 25: మెట్‌పల్లి పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి వడ్లకొండ ఆనంద్ రూ.25116 శుక్రవారం పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాంకు అందజేశారు. ఇక్కడ పద్మశాలీ సంఘం సభ్యులు సంకు ఆనంద్, భీమనాతి సత్యనారాయణ, నాగరాజు, గణేశ్, మురళి, హన్మాండ్లు, తదితరులున్నారు.

కొడిమ్యాల, అక్టోబర్ 25: మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వరాలయానికి గ్రామానికి చెందిన గుర్రం రమేశ్-అనురాధ దంపతులు శుక్రవారం రూ. 25 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి

పెగడపల్లి, అక్టోబర్ 25: రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ సూచించారు. పెగడపల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం సహకార సంఘ కార్యాలయంలో విండో కార్యదర్శులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చే రైతులకు సీరియల్ ప్రకారం నంబర్లను కేటాయించాలని, టార్పాలిన్ కవర్లు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని సూచించారు. సహకార సంఘ రిజిస్ట్రార్ మల్లేశం, విండో కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, మధుకర్, రవీందర్‌రెడ్డి, సిబ్బంది హైమద్, అనిల్, అంజయ్య పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు నోటీసులు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 25: తిప్పన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఎన్‌హెచ్-63 భూనిర్వాసితులకు రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. రికార్డ్ అసిస్టెంట్ కిషన్, జూనియర్ అసిస్టెంట్ కనకయ్య పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

కొడిమ్యాల, అక్టోబర్ 25: శ్రీరాములపల్లి గ్రామంలో శుక్రవారం యాసంగిలో సాగు చేసే పంటలపై కరీంనగర్ ఏరువాక శాస్త్రవేత్తలు మదన్‌మోహన్, రాజేంద్రప్రసాద్ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, పింగలి మనోహర్, గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొడిమ్యాల, అక్టోబర్ 25: మండల కేంద్రానికి చెందిన కొత్తూరి సురేందర్ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.